క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

పుంగనూరు: రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం పుంగనూరులో పర్యటించనున్నారని వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ రాయల సీమ జిల్లాల ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పర్యటనలో భాగంగా వీధి వ్యాపారులకు సోలార్ లైట్లను మంత్రి పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అదనపు వైద్యాధికారిగా బాలాజీ



బాధ్యతలు స్వీకరిస్తున్న బాలాజీ

సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లె పీహెచ్‌సీ అదనపు వైద్యాధికారిగా బాలాజీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందేలా పని చేస్తామని తెలిపారు.

తీరిన తాగునీటి సమస్య

పెద్దపంజాణి: మండలంలోని మాదనపల్లె పంచాయతీ చింతలపల్లెలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. కొంతకాలంగా గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. గ్రామస్తులు ఈ విషయాన్ని సర్పంచ్ రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన శనివారం ట్యాంక్‌ను ఏర్పాటు చేయించి నీటి సరఫరాను ప్రారంభించారు. సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

తిమ్మరాయస్వామికి విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో తిమ్మరాయి స్వామి

కుప్పం: పట్టణ సమీపంలోని గుత్తార్లపల్లెలో శ్రీప్రసన్న తిమ్మరాయస్వామి ఆలయంలో శనివారం మండల పూజలు వైభవంగా నిర్వహించారు. మహా కుంబాభిషేకం జరిగి 40 రోజులు అయిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకం అనంతరం విశేషంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

29 రకాల విత్తనాల పంపిణీ



మల్దేపల్లెలో విత్తనాల పంపిణీ

గుడుపల్లె: వైఎస్సార్ క్రాంతి పథకం కింద రైతులకు 20 రకాల విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏపీఎం శ్రీనివాసులు తెలిపారు. శనివారం మల్దేపల్లెలో గ్రామ సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సమీపిస్తుండడంతో రైతులకు కావాలసిన విత్తనాలను ఆయా గ్రామ సమాఖ్యల ద్వారా తీసుకోవాలన్నారు. అనంతరం రైతు దినోత్సవం సందర్భంగా ఆదర్శ రైతులను సన్మానించారు. ఎంపిటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ స్వామి, మునికృష్ణ,లక్ష్మిపతి, రంగప్ప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ అగ్రి ల్యాబ్ ప్రారంభం



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి

పలమనేరు: పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నియోజకవర్గ స్థాయి డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జే.మురళీకృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్రంతో రైతులకు ఎన్నో సేవలు అందుబాటులోకి వచ్చినట్టేనన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా ల్యాబ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ కేంద్రంలో విత్తనాలు, ఎరువుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించుకోవచ్చునన్నారు. అదే విధంగా పశువులకు సోకే వ్యాధుల నిర్ధారణ సైతం ఇక్కడ తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏడీ అన్నపూర్ణదేవి, వెటర్నరీ ఏడీ రవికుమార్, మార్కెట్ కార్యదర్శి సంజీవకుమార్, ఏవో సంధ్య, ఆత్మా చైర్మన్ గోవిందురెడ్డి, ఏఈవోలు, ఆర్‌బీకే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రాజన్నకు మహా నివాళి





వి.కోట: నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ,నేతలు, పుంగనూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అలీమ్‌బాషా, అమ్ము

పలమనేరు: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమం రూపంలో జనం గుండెల్లో నేటికి బతికే ఉన్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్ద వైఎస్సార్ జయంతిని వైఎస్సార్ సీపీ నా యకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కావడపల్లెలో గ్రామస్తులు వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు మురళీకృష్ణ, రంగనాథం, మున్సిపల్ వైస్ చైర్మెన్ చాన్భాకమాల్, సర్పంచుల సంఘ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు రఘునాథ్, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

గుడుపల్లె: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు బాంధవుడని, ఆయన సేవలు మరవలేవని ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ పేర్కొన్నారు. శనివారం పీఈఎస్ మెడికల్ కళాశాల వద్ద మెయిన్ రోడ్డులో వైఎస్సార్ జయంతిని వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భరత్ వైఎస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఎంపీపీ వరలక్ష్మి,జెడ్పీటీసీ కృష్ణమూర్తి, పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: పట్టణంలో మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ డిపోలో వైఎస్సార్ మజ్దూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, డీఎం సుధాకరయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ లలిత, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. మండల కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

గంగవరం: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరులో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

రొంపిచెర్ల: గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఇబ్రహీంఖాన్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి కేక్ కట్ చేశారు. స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు.

సోమల: మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ రాజేశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు.

బైరెడ్డిపల్లె: మండల కేంద్రంలోఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

చౌడేపల్లె: ఎంపీపీ గాజుల రామ్మూర్తి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. నాయకులతో కలసి ఆయన వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సదుం: దివంగత మహానేత వైఎస్సార్ సంక్షేమ పాలన ఆదర్శంగా నిలిచిపోయిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు వైఎస్సార్

వి.కోట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. శనివారం పట్టణంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి ఘనంగా జరిగింది. వైఎస్సార్ కాంస్య విగ్రహానికి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు, రైతులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. పెట్టారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్లతో ప్రదర్శన

మహానేత స్మృతులను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఐటీవింగ్, సోషల్‌మీడియా విభాగం నాయకులు బెంగుళూరు నుంచి ముళబాగల్ మీదుగా వి.కోటకు 175 కార్లతో ప్రదర్శనగా వచ్చారు. పట్టణ మంతా జై జగన్, జైజగన్ నినాదాలతో మార్మోగింది. వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. ఎంపీపీ యువరాజ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, జూనియర్ కళాశాల చైర్మన్ అమరేంద్ర, సింగిల్‌విండో చైర్మన్ గోపిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌లా ఆకట్టుకున్న బాలుడు

వి.కోట: వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్‌ఖాన్ కుమారుడు అమీర్ ఖాన్ శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డిని తలపిస్తూ ఆయన డ్రెస్ కోడ్‌తో అభివాదం చేయడం ఆకట్టుకుంది. పలువురు సెల్ఫీలు, ఫొటోలు తీసుకున్నారు.



వైఎస్సార్‌ను తలపిస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న అమీర్



గుడుపల్లె: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు



చౌడేపల్లెలో ..



పలమనేరు: నివాళులర్పిస్తున్న, మున్సిపల్ చైర్మన్ పవిత్ర, నాయికులు



పలమనేరు : కావడపల్లెలో గ్రామస్తుల నివాళి



పుంగనూరు : కేక్ కట్ చేస్తున్న భాస్కర్‌రెడ్డి, అమరనాథరెడ్డి



కల్లూరులో..



రొంపిచెర్లలో..



సోమలలో



బైరెడ్డిపల్లెలో..



పెద్దపంజాణిలో..

200 కార్లతో ఐటీ వింగ్ మహా ప్రదర్శన



కుప్పం: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం/శాంతిపురం/ రామకుప్పం/ గుడుపల్లె : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను శనివారం కుప్పం నియోజకవర్గంలో ఘ నంగా నిర్వహించారు. జయంతి వేడకలను జగనన్న ప్రగతి పథం పేరిట బెంగళూరు నగరంలో ఐటీ రంగంలో పనిచేస్తున్న వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా టీమ్ తరలి వచ్చింది. 200 కార్లతో బెంగళూరు నుంచి కుప్పం వరకు మహా ర్యాలీగా వచ్చారు. కుప్పం నియోజకవర్గం ప్రారంభంలోని రామకుప్పం మండలం చెల్దిగానిపల్లె వద్ద ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ స్వాగతం పలికారు. అనంతరం అన్ని మండల కేంద్రాల్లో వైఎస్సార్ విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. జోహార్ వైఎస్సార్, కడప మాదే, కుప్పం మాదే, బైబై బాబు అంటూ నినాదాలు చేశారు. ప్రతి మండల కేంద్రంలో బాణసంచా పేల్చుతూ స్వాగతం పలికారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మొగసాల రెడ్డెప్ప, ఎంపీపీలు సుబ్రమణ్యం, అశ్విని, జెడ్పీటీసీ సభ్యులు నితిన్ రెడ్డి, శరవణ, శ్రీనివాసులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయాలు జగన్‌తో సాధ్యం

మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ఆయన తనయుడు ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని ఎంపీ రెడ్డెప్ప అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని కుప్పం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలు సంతోషంగా ఉన్నారని, మహానేత వైఎస్సార్ ఆశయం కూడా ఇదేనని అన్నారు.

మరువలేని నేత వైఎస్సార్

ప్రజల గుండెల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కుప్పంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇస్తామని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంటే జనం ఉన్నారని పేర్కొన్నారు.

వైఎస్సార్ వల్లే ఐటి రంగంలోకి ప్రవేశం

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులతో ఐటీ రంగంలోకి ప్రవేశించామని ఐటీ, సోషల్ మీడియా సభ్యులు ప్రతాప్ తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో చదివి ఎంతో మంది ఐటీ రంగంలో రూ.లక్షల జీతాలతో విదేశాల్లో సైతం ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఆయన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి మరింతగా విద్యారంగాన్ని ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు.

వరసిద్ధుని దర్శనానికి 5 గంటలు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తడంతో ఐదు గంటలు పట్టింది. ఉదయం నుంచి భక్తుల తాకిడి మొదలైంది. దీంతో కంపార్ట్‌మెంట్‌లు రూ.150, రూ.100, ఉచిత క్యూలన్నీ భక్తులతో నిండిపోయి ఆలయం వెలుపల కోనేరు వరకు బారులు తీరారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనార్థం విచ్చేశారని తెలుసుకున్న ఆలయ ఈఓ వెంటనే అక్కడికి చేరుకుని, దర్శన ఏర్పాట్లు చేశారు.వీఐపీ క్యూలో ప్రొటోకాల్‌కు సంబంధించిన వారిని మాత్రమే స్వామివారి దర్శనానికి అనుమతించాలని ఆయన అక్కడున్న సిబ్బందికి స్పష్టం చేశారు.



అర్హులందరికీ పథకాల లబ్ధి



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: కులాలు, మతాలు పార్టీలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తోందని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. శనివారం మండలంలోని గోనుమాకులపల్లె పంచాయతీలోని గోనుమాకులపల్లె, తెట్టు, నామాలవంక,మర్రిమాకులపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 632 గృహాలను సందర్శించారు. పథకాల లబ్ధిని వివరించారు. చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీలు డాక్టర్ తమీమ్, లక్ష్మణ్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఏఎంసీ చైర్మన్

పలమనేరు: మహానేత వైఎస్సార్ జయంతి సందర్భగా మండలంలోని రైతుభరోసా కేంద్రాల్లో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏఎంసీ ఆవరణలోని అగ్రి ల్యాబ్‌లో జరిగిన కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ రైతు బాంధవుడు వైఎస్సార్ అని అన్నారు. ఉచిత కరెంట్, బకాయిల మాఫీ తదితరాలతో ఆయన రైతు పక్షపాతిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆర్‌బీకేల ద్వారా అందుతున్న సేవలను వ్యవసాయశాఖ అధికారులు వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. అదే విధంగా పట్టణ సమీపంలోని టీజేపీ కార్యాలయంలో రైతు దినోత్సవం సందర్భంగా పలువురు ఆదర్శ రైతులకు తాతయ్యనాయుడు ఆధ్వర్యంలో సన్మానించారు.

నేడు కళామందిరం వార్షికోత్సవం

పలమనేరు: పట్టణ సమీపంలోని కళామందిరం తొలి వార్షికోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు, సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 16 మంది సాహితీవేత్తలకు పురస్కారాలు, తెలుగు సంబంధించి నిర్వహించిన పోటీల్లో విజేతలు 50మంది విద్యార్థులకు బహుమతులను అందించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

బంగారుపాళెం: స్థానిక ఎన్‌పీసీ నాయుడు పార్కులో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరచౌదరి తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, తిరుపతి అరవింద్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు.

అన్నదాతలకు అండగా ఆర్బీకేలు



కమ్మపాళ్యం ఆర్బీకే

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్య పాలన ఏర్పాటు చేయాలనే ధ్యేయంతో ప్రతి రెండువేల జనాభా ఉన్న ప్రాంతాలను సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాటికి అనుబంధంగా సత్వరమే రైతులకు సేవలు అందించాలనే ఆశయంతో 2020 మే 30వ తేదీన రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. అవసరమైన అన్ని సేవలో ముంగిటే లభిస్తుండడంతో వ్యవసాయం పండుగలా మారిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపంజాణి మండలంలో 9500 రైతులు ఆర్బీకేల ద్వారా సేవలు పొందుతున్నారు.

– పెద్దపంజాణి

- జగనన్న పాలనలో రైతుకు భరోసా...
- సొంత ఊర్లోనే ఎరువులు, విత్తనాలు
- కొత్తపంటల సాగుపై రైతులకు శిక్షణ
- సస్యరక్షణ మందుల వాడకంపై అవగాహన
- అందుబాటులో అధికారులు
- నాడు వ్యవసాయమే దండగన్న చంద్రబాబు
- నేడు పండుగలా పంటల సాగు

రైతులను రాజుగా చేయలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలతో రైతులకు అన్ని సేవలు ఇంటి ముంగిటే లభిస్తున్నాయి. పంటల సాగు చేయక ముందే మట్టి నమూనాల సేకరణ, సాగు విధానం, పొలం బడి ద్వారా రైతులకు శిక్షణ, సస్యరక్షణ మందులు వాడే పద్ధతులపై రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చి అవగాహన కల్పిస్తున్నారు. కొత్త రకం పంటలను సాగుచేసి అధిక దిగుబడులు సాధించేలా చైతన్యం తెస్తున్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోంది. రైతు భరోసా పథకం కింద ముందుగానే రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నారు. యాంత్రీకరణ పరికరాలను సరఫరాచేస్తూ కూలీల సమస్యను తీర్చుతూ పంట సాగు పెట్టుబడులు ఖర్చు తగ్గించడంలో రైతులకు అధికారులు సలహాలిస్తున్నారు. సాగు చేసే క్రమంలోనే ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట వివరాలు నమోదు చేసి నష్టం వాటిల్లితే పరిహారం సైతం అందేలా చర్యలు చేపడుతూ పొరుగు రాష్ట్రాలకు ఆర్బీకేలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. అక్కడే పశువులకు వైద్య సేవలందించడానికి సైతం వెటర్నరీ అసిస్టెంట్‌లను నియమించి పాడి పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ఆర్‌బీకేల ద్వారా రైతులకు ప్రభుత్వం సేవలను సులభతరం చేసింది. దీంతో గతంలో కూలీలుగా మారిన రైతులందరూ నూతనోత్సాహంతో పొలం బాట పడుతున్నారు. ఆర్‌బీకేలు తమకు వరంలా మారాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



కమ్మపాళ్యం ఆర్బీకేలో వేరుశనగ విత్తనాల పంపిణీ



లింగాపురం ఆర్బీకేలో ఎరువుల పంపిణీ

పెద్దపంజాణి మండలంలో ..

రైతు భరోసాకేంద్రాలు :	19
సిబ్బంది :	18
మల్టీఫంక్షనల్ కియోస్క్‌లు :	19
సేవలు పొందుతున్న రైతులు :	9500
పంపిణీ చేసిన ఎరువులు :	1480 టన్నులు
పురుగు మందులు :	50 లీటర్లు
విత్తనాలు :	160 కిలోలు
వేరుశనగ విత్తనాలు :	7833.30 క్వింటాళ్లు
కస్టమ్ హైరింగ్ సెంటర్లు :	19
వైఎస్సార్ యంత్ర సేవ కింద అందించిన ట్రాక్టర్లు :	13
పంపిణీ చేసిన కౌలుకార్డులు :	35
రైతు భరోసా కింద పంపిణీ :	రూ.22.39 కోట్లు

నాడు రైతులంటే చులకన

తెలుగుదేశం పాలనలో వ్యవసాయమే దండగన్న చంద్రబాబు. పంటల సాగుకు సకాలంలో విత్తనాలు అందక రైతుల అష్ట కష్టాలు.. సాగు పెట్టుబడి అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు..ఎరువులు, విత్తనాల కోసం వెళ్లి తొక్కిసలాటలో ప్రాణాలు వదిలిన రైతులు..వర్షాలు లేక కరువు విలయతాండవం.. వ్యవసాయానికి అర్ధరాత్రి పూట సరఫరా.. అదీ విడతల వారీగా.. అర్ధరాత్రి పొలానికి వెళుతూ విషపురుగుల దాటికి రైతుల కన్నుమూత.. పంటలకు గిట్టుబాటు ధర లేదు..సస్య రక్షణ చర్యలకు అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు లేనే లేవు. ఏది కావాలన్నా వ్యయ ప్రయాసకోర్చి మండల కార్యాలయానికి పరుగులు తీసే దుస్థితి.

గ్రామంలోనే అన్నీ అందుతున్నాయ్



ప్రభుత్వం వ్యవసాయన్ని పండగ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటోంది. ఏటా పెట్టుబడి సాయం అందిస్తోంది. ఉచిత పంట బీమా సౌకర్యం కల్పిస్తోంది. గ్రామాల వారీగా సీఎస్‌సీ సెంటర్లను ఏర్పాటుచేసి యాంత్రీకరణను అందుబాటులోకి తీసుకువచ్చింది. అన్ని సేవలు గ్రా మంలోనే లభిస్తున్నాయి.

– హరినాథ్, శంకర్రాయలపేట

గతంలో ఇబ్బంది పడేవాళ్లం



గతంలో విత్తనాలకోసం మండల కేంద్రాలకు వెళ్లే వాళ్లం. విత్తన కాయల కోసం పోటీ పడే సమయంలో క్యూల్లో తొక్కిసలాటలు జరిగేవి. ప్రస్తుతం ఎలాంటి సమస్యలు లేకుండా ఉన్న గ్రామంలోనే విత్తనాలు ఇస్తున్నారు. ఏ పంట ఎలా సాగుచేయాల్లో అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

– వి. సుబ్రమణ్యం, కొత్తబూదగవల్లి